- ఓటేయకుంటే కరెంట్ కట్: కాంగ్రెస్ బెదిరింపు
- ఎన్డీయే పాలనలో బడా పారిశ్రామికవేత్తలకే లబ్ధి!
- ఎన్నికల పరిశీలనకు విదేశీ పార్టీల నేతలు
- జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సమన్లు
- పదకొండేండ్లకే గౌరవ డాక్టరేట్!

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బీజేపీకి దో సౌ డాటే!

ఉత్తరాది రాష్ట్రాల్లో కమలానికి ఎదురుగాలి

రెండు దశల పోలింగ్ తర్వాత '400 పార్' నినాదం పక్కకు

›8

గురువారం THURSDAY 2.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 328 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

గురువారం, సూర్యోదయం: 5-49, సూర్యాస్తమయం: 6-37. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 1-54 వరకు. నక్షత్రం: ధనిష్ఠ తెల్లవారుజామున 5-48 వరకు. వర్జ్యం: ఉదయం 6-58 నుంచి ఉదయం 8-28 వరకు. రాహుకాలం: పగలు 1-47 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-57 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: సాయంత్రం 3-59 నుంచి సాయంత్రం 5-29 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు పోటెత్తిన జనసందోహం; మానుకోట వద్ద బస్సులోనే ఈసీ నోటీసులు అందజేస్తున్న కురవి తహసీల్దార్, చిత్రంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

తెలంగాణ ఆవాజ్‌పై ఆంక్షలు

కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం.. ఈసీ ఆదేశం.. కాంగ్రెస్ ఫిర్యాదుపై నిర్ణయం

ఆయన కుల ఉద్వేగాలు రేకెత్తించలేదు.. మతాన్ని ఎంత మాత్రం వాడుకోలేదు.. జాతుల వైరాన్ని జాతీయ ప్రచారాంశంగా చేయలేదు.. ఆయన కేవలం ప్రజలను కొన్ని సూటి ప్రశ్నలు అడుగుతున్నారంతే! మీకు నా ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ఇప్పుడు అమలవుతున్నాయా? మీకు వారు మాటిచ్చిన హామీలు నెరవేరాయా? తెలంగాణకు బీజేపీ చేసింది ఏమిటి? కాంగ్రెస్ విధానాలు ఎట్లున్నయి? మీ తరపున ఎవరు కొట్లాడాలె? కేసీఆర్ వేస్తున్న ఈ ప్రశ్నలకు తెలంగాణ దద్దరిల్లుతున్నది. ప్రతి పట్నంలో రోడ్డంతా ప్రభం'జన షో'గా మారుతున్నది.

> 'సీఎం.. సీఎం.. సీఎం..' అంటూ ఆపలేని నినాదాల హోరుతో ఊరూరూ మార్మోగుతున్నది. రైతు, ముసలి, మహిళ, యువత మళ్లీ మా ఓటు కేసీఆర్‌కే అని నినదిస్తున్నది. ఇంకేముంది? తెలంగాణలో పాగా వేయాలనుకుంటున్న పార్టీ, అధికారం శాశ్వతమనుకుంటున్న మరో పార్టీ.. రెండూ కేసీఆర్ గర్జనకు ఉలిక్కిపడ్డాయి.

ఫలితం తెలంగాణ గొంతుకపై 48 గంటల నిషేధం. ఒకరు ఫిర్యాదు చేశారు. ఊహించినట్టే ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయినా దేశంలో మహా మహా నాయకులు మహా అపచారాలు, మతోద్వేగ ప్రకటనలు చేస్తున్నా రాని తక్షణ స్పందన కేసీఆర్ విషయంలోనే ఎందుకొచ్చింది? ఇది అర్థం చేసుకోలేనంత తెలివిడి లేనివాళ్లా తెలంగాణ ప్రజలు! 48 గంటల ప్రచార నిషేధం బీఆర్ఎస్ ప్రచండ విజయాన్ని ఆపగలుగుతుందా?

- బుధవారం రాత్రి 8 గంటల నుంచి అమల్లోకి
- రేపు రాత్రి 8 గంటల వరకు బ్యాన్: సీఈసీ
- మానుకోటలో ఈసీ నోటీసులు అందజేత
- వెంటనే ప్రచారం ఆపేసిన బీఆర్ఎస్ అధినేత

మహబూబాబాద్/హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ మలయ్ మాలిక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం (మే 1వ తేదీ) రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. గత నెల 5న సిరిసిల్లలో జరిగిన ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఫిర్యాదు చేశారని, దాన్ని పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. గతంలోనూ కేసీఆర్ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి మాట్లాడారని ఈసీ పేర్కొన్నది. 48 గంటల నిషేధం సమయంలో కేసీఆర్ ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, మీడియాతో కూడా మాట్లాడకూడదని స్పష్టంచేసింది. కేసీఆర్‌కు ›3వ పేజీలో

మరి రేవంత్ మాటల సంగతేంది?

నా ప్రచారంపై నిషేధం 48 గంటలే కార్యకర్తలు 96 గంటలు పనిచేస్తరు

బీఆర్ఎస్‌కు స్వప్రయోజనాలు ఉండవు

ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరు

5 నెలల్లోనే తెలంగాణ అంతా ఆగమాగం

మహబూబాబాద్ జిల్లాను సీఎం తీసేస్తడట

గోదారిని ఎత్తుకెళ్తానన్న మోదీకి బుద్ధి చెప్పాలి

నినాదాలుగానే మిగిలిన బీజేపీ వాగ్దానాలు

దుష్ట పరిపాలన వల్ల రైతుల ఆత్మహత్యలు

మహబూబాబాద్ రోడ్‌షోలో కేసీఆర్

హైదరాబాద్, మే1 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సంఘం తనపై 48 గంటల నిషేధం విధిస్తే, బీఆర్ఎస్ బిడ్డలు 96 గంటలపాటు అవిశ్రాంతంగా పనిచేస్తారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. ఈసీ ఇష్టారీతిగా వ్యవహరిస్తూ ఎంపిక చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నదని ధ్వజమెత్తారు. 'కేసీఆర్ పేగులు మెడలో వేసుకుంటా, గుడ్లు పీకుతా' అని రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలు మాట్లాడినా ఆయనపై ఈసీ నిషేధం విధించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు 96 గంటలపాటు పనిచేయాలని పిలుపునిచ్చారు. బస్సుయాత్రలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో బుధవారం కేసీఆర్ రోడ్‌షో ›2వ పేజీలో

ఇవి అనుచితం కావా?

> దేశ వనరులపై మొదటి హక్కు ముస్లింలకే అని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. దీనర్థం ప్రజల సంపదను వారు(కాంగ్రెస్) స్వాధీనం చేసుకుని 'ఎక్కువ మంది పిల్లలున్న వారికి' పంచేస్తారు. మన చెల్లెళ్ల వద్ద ఎంత బంగారం ఉంది.. ప్రభుత్వ ఉద్యోగుల వద్ద ఎంత డబ్బు ఉన్నది అని తనిఖీ చేస్తారు. హిందూ మహిళల మంగళసూత్రాలనూ వదిలిపెట్టరు.
>
> - రాజస్థాన్ బాన్స్‌వారా సభలో ప్రధాని మోదీ

ముస్లిం పర్సనల్ చట్టాలను తీసుకొస్తామని, దేశాన్ని షరియా చట్టం ప్రకారం నడుపుతామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్నది. ముస్లిం లీగ్ అజెండాను తీసుకురావాలని ఆ పార్టీ భావిస్తున్నది.

- అమిత్‌షా, కేంద్రహోంమంత్రి

> నువ్వు మాట్లాడే లత్కోరు, లఫంగి మాటలకు అంగీ, లాగు ఊడదీసి చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా బిడ్డా! కొడుకు, బిడ్డతో కలిసి ఉండేందుకు చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్‌రూం కట్టిస్తా. పదేండ్లు రాష్ట్రాన్ని దోపిడీ దొంగల్లా, అడవి పందుల్లా పట్టి పీడించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే ఆయనము.. మీద డ్రాయర్ కూడా ఉండదు.
>
> -ఏప్రిల్ 6న తుక్కుగూడ జనజాతర సభలో సీఎం రేవంత్

ఓఎంఆర్ బేస్డ్ ఆఫ్‌లైన్‌లో గ్రూప్-1 ప్రాథమిక పరీక్షలు

టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వెల్లడి

జూన్ 9న పరీక్షకు ఏర్పాట్లు ›8

సంగారెడ్డిలో బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు

మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే తనిఖీలు

ఓటమి భయంతోనే ఐటీ దాడులు: ఎమ్మెల్యే ప్రభాకర్ ›8

తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు

ఎండల తీవ్రతతో ఎన్నికల సంఘం నిర్ణయం ›6

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Venkobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 54	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	129	219
	Retail Live Bird kg	Skin Less kg
	151	249

Conditions Apply.

Issued in the interest of consumers

కాంగ్రెస్ - బీజేపీ డూప్ ఫైట్

- బడే భాయ్.. ఛోటే భాయ్ సరికొత్త నాటకం
- కేసీఆర్ ప్రచారంతో ఒక్కసారిగా మారిన సీన్
- కేంద్ర, రాష్ట్ర సర్కార్లను ఎండగడుతున్న కేసీఆర్
- 12 స్థానాల వరకు బీఆర్ఎస్ గెలిచే అవకాశం
- ఇప్పటికే పలు జాతీయ సర్వే సంస్థల అంచనాలు
- ప్రజాదరణను జీర్ణించుకోలేక 'ఎమోషనల్ డ్రామా'
- ప్రచారం నుంచి ఏకంగా కేసీఆర్‌ను తప్పించే ఎత్తుగడ
- ఈసీ ద్వారా 48 గంటలపాటు ప్రచారంపై నిషేధం
- రాజకీయ కుట్రేనంటున్న రాజకీయ విశ్లేషకులు



మోదీ రాష్ట్రానికి రావడానికి రెండు రోజుల ముందు.. టీపీసీసీ సోషల్ మీడియా ఖాతాల్లో ఫేక్ వీడియో పోస్ట్ అయ్యింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి బీజేపీని విమర్శించారు. మోదీ రావడానికి ఒకరోజు ముందు.. ఢిల్లీ నుంచి పోలీసులు వచ్చి రేవంత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి వెళ్లారు. రేవంత్ ప్రెస్‌మీట్ పెట్టి 'తెలంగాణ ఆత్మగౌరవం' నినాదం ఎత్తుకున్నారు. ›3

- మోదీ వచ్చినరోజు.. ఫేక్ వీడియోల గురించి మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు నడుస్తున్నాయంటూ విమర్శలు గుప్పించారు.
- మోదీ వెళ్లిన మరుసటి రోజు.. సీఎం రేవంత్‌రెడ్డి 'గుజరాత్ అహంకారం.. తెలంగాణ పౌరుషం' అనే నినాదాన్ని తెరమీదికి తెచ్చారు. మరోసారి ప్రెస్‌మీట్ పెట్టి కేంద్రంపై విమర్శలు గుప్పించారు.
- ఇదే సమయంలో కేసీఆర్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకున్నది. ప్రజల్లోకి వెళ్లకుండా, ప్రచారం చేయకుండా 48 గంటలపాటు నిషేధం విధించింది.

పోలింగ్ శాతంపై దోబూచులాట

- ఎలక్షన్ కమిషన్ తీరుపై ప్రతిపక్షాల అనుమానం
- పది రోజులైనా బయటకురాని తుది పోలింగ్ శాతాలు
- ఇది వరకటి ఎన్నికల్లో ఒకటి రెండు రోజుల్లోనే వెల్లడి
- ఓటింగ్ శాతంలో భారీ పెంపుపైనా పలు సందేహాలు
- పోలింగ్ రోజు లెక్కకు, ఖరారుకు మధ్య 6 శాతం తేడా!

న్యూఢిల్లీ, మే 1: సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని అధికారికంగా వెల్లడించడానికి ఎన్నికల కమిషన్ ఎందుకు జాప్యం చేస్తున్నది? పోలింగ్ జరిగిన రోజు చెప్పిన లెక్కకు, చివరి లెక్కకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటానికి కారణమేంటి? అసలు నియోజకవర్గాల వారీగా ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఎంత మంది ఓటేశారు? అనే వివరాలను ఎందుకు వెల్లడించడం లేదు? ఈ ప్రశ్నలు ఇప్పుడు దేశంలోని ప్రతిపక్ష పార్టీలను, రాజకీయ విశ్లేషకులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మొదటి, రెండో విడత ఎన్నికల ప్రక్రియపై వివిధ పార్టీల నేతలు ›7వ పేజీలో

బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి

క్రిశాంక్ అక్రమ అరెస్ట్

పంతంగి టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి..

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే కారణం

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే అరెస్టు: కేటీఆర్

వ్యవస్థల దుర్వినియోగంలో సీఎం: జగదీశ్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, మే 1: బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రిశాంక్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ కేసు నమోదు చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. తన సంతకం ఫోర్జరీ చేయడంతో పాటు, ఫేక్ సర్క్యులర్ ప్రచారం చేసిన క్రిశాంక్, ఇతర బీఆర్ఎస్వీ నాయకులపై చర్యలు తీసుకోవాలని చీఫ్ వార్డెన్ మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై ఐపీసీ 469, 465, 468, 417, 471, 505 (1) (బీ),(సీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఓయూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొని కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వైపు వస్తుండగా ›6వ పేజీలో

- సీఎం జిల్లాలో దాహం..దాహం

సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా పాలమూరులో దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగునీటి కోసం మహబూబ్‌నగర్ ప్రజలు తల్లడిల్లుతున్నారు. వారం రోజులుగా మంచినీళ్లు రావడం లేదని బుధవారం బోయపల్లి వాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించారు. గ్రామంలో బొర్రాయి పండుగ ఉన్నా కనీసం మున్సిపాలిటీ నీరు సరఫరా కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటి దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని వాపోయారు. వారి నిరసనతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోగా, పోలీసులు వచ్చి బలవంతంగా మహిళలను పక్కకు నెట్టేశారు. - మహబూబ్‌నగర్ అర్బన్

15 జిల్లాలకు రెడ్ అలర్ట్

18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

6వ తేదీ వరకు తీవ్ర వడగాడ్పులు

వడదెబ్బకు ఐదుగురు మృతి

తాండూరులో కుప్పకూలిన టీచర్

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రం నిప్పుల కుంపటిగా మారింది. బుధవారం ఎండ తీవ్రత మరింత పెరిగింది. రానున్న వారం రోజులు వడగాడ్పుల తీవ్రత ఇంకా పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత 46.2 డిగ్రీలుగా నమోదైనట్టు వాతావరణ శాఖ పేర్కొన్నది. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రత నల్లగొండ జిల్లా గూడాపూర్‌లో 46.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ములుగు జిల్లా మంగపేట, కొత్తగూడెం జిల్లా భద్రాచలం, సూర్యాపేట జిల్లా ›5వ పేజీలో